క్లుప్తంగా

నేడు సబ్‌స్టేషన్ ప్రారంభం

కొత్తూరు: మండలంలోని సిద్దాపూర్ శనివారం 33కేవీ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జనం కోసమే 'జనసేన'



సభ్యత్వ నమోదు చేయిస్తున్న జనసేన నాయకులు

కొందుర్గు: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జనం కోసం పనిచేయడమే జనసేన పార్టీ లక్ష్యమని ఆ పార్టీ షాద్‌నగర్ ఇన్‌చార్జి రాజునాయక్ అన్నారు. శుక్రవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం రావిర్యాల గ్రామంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, శ్రీశైలం, శంకర్‌నాయక్, శ్రీను, పవన్, సుజాత, పెంటమ్మ, పద్మమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

కొత్తూరు: వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు కె.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని బైరంపల్లి, చిన్న ఉమ్మెంత్యాల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఓడిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, పరశురాం, సంజీవ, శ్రీను, చంద్రయ్య, రాములు, రామయ్య, పాండు, విజయ్, శ్రీకాంత్, నర్సింహగౌడ్, కృష్ణగౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో ఆరోగ్యం

చేవెళ్ల: సేంద్రియ వ్యవసాయమే మేలు అని పామెన సర్పంచ్ మల్లారెడ్డి, మల్లారెడ్డిగూడ సర్పంచ్ మోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పామెన, మల్లారెడ్డిగూడ అనుబంధ గ్రామం ఎర్రోనికోటల గ్రామంలో శుక్రవారం వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూరగాయ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరటి మొక్కల పెంపకంలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగుచేయాలని సూచించారు. వెల్‌స్పన్ కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లో సేంద్రియ కూరగాయల సాగుపై అవగాహన కల్పించి విత్తనాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెల్‌స్పన్ సీఎస్ఆర్ హెచ్.సురేశ్, ఫౌండేషన్ మేనేజర్ బద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొమ్మిది రోజులకు చేరిన సమ్మె



సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

షాద్‌నగర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నేత రాయికంటి గోపాల్ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు సమ్మె శిబిరంలో కూర్చుని మద్దతు తెలిపారు. గోపాల్ మాట్లాడుతూ... ప్రభుత్వం జీఓ నెంబర్ 8 ప్రకారం బకాయిలతో సహా కనీస వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జంగమ్మ, శిరీష, అమృత, రజిత, మాధవి, రహెనా, సరోజ, ఊర్వశి, విజయలక్ష్మి, బుజ్జమ్మ, స్వాతి, పద్మమ్మ, యాదమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

షాబాద్ సీఐ యాదయ్యగౌడ్

షాబాద్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని షాబాద్ సీఐ యాదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామర్లపల్లి నుంచి చేగూరు వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో శంషాబాద్ ఆర్క్యాన్ ఆస్పత్రి వారి సహకారంతో బారికేడ్స్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచ్ లింగం, ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామస్తులు దయాకర్‌చారి, భూపాల్, మహేందర్, మాధవరెడ్డి, రాఘవేందర్, మల్లేశ్ తదితరులున్నారు.

ఉపాహారం చదువుకు ఉపకారం



షాద్‌నగర్: విద్యార్థులతో కలిసి ఉపాహారం భుజిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



చేవెళ్ల: ఊరెళ్ల జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాహారం వడ్డిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంఈఓ

- శక్తివంతమైన భవిష్యత్ తరాన్ని తయారు చేయడమే సీఎం లక్ష్యం
- సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: శక్తివంతమైన భవిష్యత్ తరాన్ని తయారు చేసేందుకు సీఎం కేసీఆర్ సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను ప్రారంభిస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్య అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులతో కలిసి ఉపాహారాన్ని రుచిచూశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువుతో పాటుగా వారిని శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం ఉపాహారం అందించి వారి కడుపు నింపే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థుల కడుపు నింపితే వారి మేధస్సు చురుగ్గా పని చేస్తుందని, శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, వైస్ ఎంపీపీ మౌనిక, హరికృష్ణ, హెచ్ఎంలు జయమ్మ, రవికుమార్, సీడీపీఓ నాగమణి, లక్ష్మణ్ నాయక్, ఎంఈఓ శంకర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ అగ్నిమాపక కేంద్రం ప్రారంభం

షాద్‌నగర్‌కు మంజూరు అయిన డబుల్ ఇంజన్ అగ్నిమాపక కేంద్రాన్ని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో అవుట్ పోస్టింగ్ అగ్నిమాపక కేంద్రం ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం డబుల్ ఇంజన్ అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసిందని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయని.. కొత్త అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో సిబ్బంది సంఖ్య పెరిగిందని, రెండు ఇంజన్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, అగ్గనూరు విశ్వం, కౌన్సిలర్ చెట్ల పావని, నర్సింహ, ఏడీఎఫ్ రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ

చేవెళ్ల: విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.మాలతి అన్నారు. మండల పరిధిలోని ఊరెళ్ల జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు ఇడ్లీ వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌కు బాసట వేసేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దసరా కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఈ పథకం నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, సర్పంచ్ జహంగీర్, ఉప సర్పంచ్ వితలయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్, గ్రామ కార్యదర్శి రాజశేఖర్, పాఠశాల చైర్మన్‌లు నర్సింలు, సత్తయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకారం

మంత్రి సబితారెడ్డి

చేవెళ్ల: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తామని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని ఊరెళ్ల అనుబంధ గ్రామం మొండివాగులో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.20లక్షల హెచ్ఎండీఏ నిధులతో వేసిన సీసీ రోడ్డు, రూ.11లక్షల మండల పరిషత్ నిదులతో యూజీడీ, రూ.5లక్షల జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు, రూ.5లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో సీసీ రోడ్డు, రూ.12లక్షల ఎన్ఆర్ఈజీఎస్, రూ.2లక్షలతో వైకుంఠధామం, రూ.8లక్షల మైనార్టీ నిధులతో నిర్మించిన మైనార్టీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముందుచూపుతో ప్రజలకు అవసరమైన పథకాలు రూపకల్పన చేసి పేదలకు అందజేస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ పనులను పూర్తి చేసుకోవటం సంతోషంగా ఉందని చెప్పారు. ఇంద్రారెడ్డి సమయం నుంచి ఈప్రాంతం మా కుటుంబంపై ప్రత్యేక అభిమానం చూపుతోందన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి చేవెళ్లలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనంతరం ఊరెళ్లలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.మాలతి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఊరెళ్ల సర్పంచ్ జహంగీర్, ఉప సర్పంచ్ వితలయ్య, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పి.ప్రభాకర్, సర్పంచ్‌లు వెంకటేశంగుప్తా, శేరి శివారెడ్డి, ఎం.మోహన్‌రెడ్డి, భీమయ్య, నరహరిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, కుంచం శివకుమార్, గని, సీహెచ్ యాదయ్య, ఉరడి నర్సింలు, డీఎం.చందు, అంజయ్య, యాదయ్య, కుమార్, వీరేశం, రాంప్రసాద్, ఎంఈఓ అక్బర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ఆగిర్యాల, విశ్వనాథ్‌పూర్, కొందుర్గు, పర్వతాపూర్, మహదేవ్‌పూర్ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని జీఎం పటేల్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఆంజనేయులు, మహేశ్‌బాబు, తహసీల్దార్ రమేశ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూప, వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, ఎంపీటీసీ సభ్యురాలు ఇస్తారమ్మ, సర్పంచ్ ఆదిలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సయ్యద్ హాఫీజ్ నాయకులు పాల్గొన్నారు.

వ్యాపార పరిశోధనలతోనే విజ్ఞానం పెంపు



మార్కెటాథాన్‌లో సేల్స్‌ఫోర్స్ ప్రతినిధులు

సేల్స్‌ఫోర్స్ కంపెనీ ప్రతినిధులు కులదీప్‌శర్మ, గిల్డాయిలైర్

మొయినాబాద్‌రూరల్: ఎంబీఏ విద్యార్థులు విద్యతో పాటు వ్యాపార రంగంలో పరిశోధనలు చేసినప్పుడే విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని సేల్స్‌ఫోర్స్ కంపెనీ ప్రతినిధులు కులదీప్‌శర్మ, గిల్డాయిలైర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మార్కెటాథాన్ పేరిట రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ఎంబీఏ కళాశాలల నుంచి దాదాపు వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్‌ఫోర్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. సేల్స్‌ఫోర్స్ బేసిక్స్, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. సేల్స్‌ఫోర్స్ కంపెనీ ట్రైనింగ్‌మేనేజర్ డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు సేల్స్‌ఫోర్స్ ప్రతినిధులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబారెడ్డి, డాక్టర్ ఎ.పద్మజ, ఎంబీఏ హెచ్ఓడీ డాక్టర్ చక్రధర్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కవిత అధ్యాపకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు

ఎంపీపీ నక్షత్రం



ఎంపీడీఓ కార్యాలయంలో పింఛన్‌దారులతో ఎంపీపీ, జెడ్పీటీసీ

మొయినాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని మొయినాబాద్ ఎంపీపీ నక్షత్రంజేవంతు, జెడ్పీటీసీ సభ్యుడు కాలె శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్ పత్రాలు అందజేశారు. భర్త చనిపోయిన 33 మంది మహిళలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంధ్య, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్ రెడ్డి, నాయకులు రాఘవేందర్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ కవిత

నందిగామ: మండల పరిధిలోని మామిడిపల్లిలో సర్పంచ్ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దసరాకు అన్ని వర్గాల వారు నూతన వస్త్రాలు ధరించాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ మహిళకు చీరలను అందజేస్తుందన్నారు. బతుకమ్మ చీరల పంపిణీతో మహిళలలో ఆత్మగౌరవం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, పార్టీ మండల కోశాధికారి శ్రీపతిరెడ్డి, నాయకులు శ్రీనివాస్, బాల్‌రాజ్, రాజుగౌడ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

శంకర్‌పల్లి: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని శేరిగూడ సర్పంచ్ మైలారం సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, కురుమ సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు చీర శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి వాసవిరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అధిక నిధులు

ఎంపీపీ రవీందర్‌యాదవ్

కేశంపేట: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేస్తోందని ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి, కోనాయపల్లి, కొత్తపేట గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.4.7కోట్ల నిధులతో పనులు చేపట్టారని గుర్తు చేశారు. అభివృద్ధి చేసే పార్టీకే ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ నవీన్‌కుమార్, కొత్తపేట, సంతాపూర్ ఎంపీటీసీ సభ్యులు మల్లేశ్‌యాదవ్, రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, ప్రభాకర్‌రెడ్డి, అల్వాల శ్రీను, శేఖర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

'ఆశ'లపై అక్రమ కేసులు ఎత్తివేయండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు



షాద్‌నగర్: ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు

షాద్‌నగర్: ఆశ వర్కర్లపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన మంత్రి కేటీఆర్ బహిరంగ సభలో ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో 30 మంది ఆశ వర్కర్ల పై కేసు నమోదు చేయడంతో శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్.రాజు మాట్లాడుతూ... తమ సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరితే పోలీసులు కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. వారిపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని కోరితే కేసులు బనాయిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ ఆశవర్కర్ల సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వారికి కనీసం రూ.18వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంతో పోలిస్తే ఆశ వర్కర్లపై పనిభారం పెరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబ, గోపాల్, ఈశ్వర్ నాయక్, ఆశ వర్కర్లు అనిత, రాధిక, సునీత, జహంగీర్, పావని, షకీలాబేగం, అంజలి, యాదమ్మ, సుజాత, వసంత, మంజుల, పార్వతి, మౌనిక, కీర్తన, నవనీత, సుమలత, సరిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించండి

కొత్తూరు: ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు వీరమోని దేవేందర్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలో ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లకు పలువురు నాయకులతో కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు సాయిబాబా, నాయకులు రాజు, నగేష్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

దాడులు సరికాదు

చేవెళ్ల: ఆశ వర్కర్లపై పోలీసుల లాఠీచార్జీ, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆశ వర్కర్లతో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడితే ప్రభుత్వం ఆశవర్కర్లపై పోలీసులతో దాడి చేయించి అరెస్టులు చేయించడం సరికాదన్నారు.



చేవెళ్ల: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆశవర్కర్లు

ప్రభుత్వం ఇప్పటికైనా సీఎం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మల్లారెడ్డి, ఆశ కార్యకర్తలు అన్నపూర్ణ, విజయలక్ష్మి, కృష్ణవేణి, మాధవి, స్వప్న, జయమ్మ, ధనలక్ష్మి, మంజుల, పావని, లలిత, సబిత, సరిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ రూ.10 లక్షలు ఇవ్వాలి

కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ జగన్

కేశంపేట: నియోజకవర్గంలో 45 వేల మంది దళితులందరికీ దళిత బంధు పథకంలో భాగంగా రూ.10లక్షలు అందజేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. దళిత బంధు పథకాన్ని కేవలంలో బీఆర్ఎస్‌లో ఆర్థికంగా బలంగా ఉన్నవారికే కేటాయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతీ దళితుడికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి అనసూయ, బలరాం, కిష్టయ్య, కృష్ణ, చంద్రయ్య, భిక్షపతి, సాయిలు, జంగయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు స్కీంలు.. గ్యారెంటీగా అమలు

పీసీసీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి

షాబాద్: వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ఆరు స్కీంలు గ్యారెంటీగా అమలు చేస్తామని పీసీసీ కార్యదర్శి సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోడంపాడులో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. ప్రజలకు వంచిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యుడు పామెన భీమ్‌భరత్, కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు చిన్నయ్య, చెన్నయ్య, సత్యనారాయణ, నాయకులు సుశాంత్, ఖలీల్‌పాషా, నర్సింహారెడ్డి, నవీన్, ఆనంద్, అక్తర్, అక్తర్ పాషా, ఆంజనేయులు, రాంచంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆ ఊర్లో ఓట్లు అడగం

24గంటల విద్యుత్ సరఫరాపై వీర్లపల్లి శంకర్ సవాల్



మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: నియోజకవర్గంలో ఏ గ్రామంలో 24గంటల విద్యుత్ సరఫరా అవుతుందో చూపిస్తే ఆ ఊర్లో ఓట్లు అడగమని పీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లిశంకర్ సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలోని హాజిపల్లి రోడ్డలో ఏర్పాటు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐటీ సంస్థల ఏర్పాటు, నిధుల సమీకరణ పేరుతో మంత్రి కేటీఆర్ భారీగా దోచుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ మోసాలను వెలికితీసి కేటీఆర్‌ను జైలుకు పంపుతామని విమర్శించారు. కొత్తూరు నుంచి షాద్‌నగర్ వై జంక్షన్ వరకు పురపాలక మంత్రి కేటీఆర్ ప్రారంభించిన రోడ్డు పనులు అసంపూర్తిగానే ఉన్నాయని, చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఎందుకు పూర్తి చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్‌కు ముఖం లేకనే షాద్‌నగర్ పర్యటనకు కేటీఆర్‌ను పంపించారని అన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. దళితబంధు పేరుతో దళితులను దగా చేశారని, డబుల్ బెడ్ ఇళ్లను అర్హులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే పంచిపెట్టారని ఆరోపించారు. సెజ్‌ల పేరుతో పేదల భూములను లాక్కొని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని సిద్దాపూర్‌లో 330 ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను ఐటీ హబ్ పేరిట లాక్కొని పేదల నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన ఆశ వర్కర్లపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, రవికుమార్‌గుప్తా, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యతో ఉజ్వల భవిష్యత్

టీవీ యాంకర్ సుజాత



ఓరియంటేషన్ డేలో టీవీ యాంకర్ సుజాత

మొయినాబాద్‌రూరల్: ఫార్మసీ విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రముఖ వక్త, టీవీ యాంకర్ బి.సుజాత అన్నారు. శుక్రవారం భాస్కర ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాంకర్ మాట్లాడుతూ.. నాలుగేళ్ల క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చన్నారు. అనంతరం కళాశాల కార్యదర్శి జేవీ కష్టారావు మాట్లాడుతూ.. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ దసక, క్యాంపస్ అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్‌రెడ్డి, హెచ్ఓడీ డాక్టర్ జ్యోత్స్న, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఏఓ సాయినాథ్, పలు విభాగాల హెచ్ఓడీలు కిషోర్‌బాబు, ఉదయ చంద్రిక, సుమలత, నాగమణి, నరోత్తంపాల్, అహ్మద్ హదీ, శ్రీకాంత్, సారా సంసాన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.